ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

సంపుటి 8 :: సంచిక 215 | విజయవాడ, ఫిబ్రవరి 6, 1968 మంగళవారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ.2.

సైకిలుపై ప్రపంచ పర్యటన

ఉమాస్కస్, ఫిబ్రవరి 5— మహమ్మద్ యూసెఫ్ అనే పదిమంది యువకులు సైకిలుపై ప్రపంచ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఇతను మొత్తం 83 వేల మైళ్ళు పర్యటించారు. ఇందుకు తొమ్మిది సంవత్సరాలు పట్టింది. ఆఫ్రికా, ఆసియా, యూరప్‌లలోని 63 దేశాలను ఇతను పర్యటించారు. ఇందుకు మొత్తం మూడు సైకిళ్ళను ఇతను వినియోగించారు. కొన్నిచోట్ల గ్రామం వర్షాలకు జనులు జడిసేరేయుటకు ఇతని వయస్సు 21 సంవత్సరాలు

బీహార్‌లో శ్రీ బి. పి. మండల్ మంత్రివర్గ విస్తరణ

కొత్తగా 29 మంది సభ్యుల ప్రమాణ స్వీకారం

ఉత్సవానికి మరి అయిదుగురు హాజరుకాని స్థితి

పాట్నా, ఫిబ్రవరి 5—

బీహార్ ప్రభుత్వం సభ్యులుగా నేటి ఉదయం ఇక్కడ రాజభవన్‌లో కొత్తగా 13 మంది మంత్రులు, 13 మంది సహాయ మంత్రులు, ముగ్గురు ఉపమంత్రులు ప్రమాణస్వీకారంచేశారు.

వీరుకాక, ఇద్దరు సహాయ మంత్రులు, ఎందుకు హాజరు కాలేదో కారణం తెలియదు. ముగ్గురు ఉపమంత్రులు కూడా నియమితులయ్యారు. కాని వారు నేటి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకాలేదు. వారిలో ఇద్దరు ఇటీవలే ఒక్కసారిగా హాజరుకాలేదు.

ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కాంగ్రెసు నాయకులలో ఒక్కరుకూడా హాజరుకాలేదు.

మంత్రులుగా నియమితులైన శ్రీ హరిహర్‌సింగ్, శ్రీ వార్ధాదండ్రవిరువా, సహాయ మంత్రులుగా నియమితులైన శ్రీ కేశవ ప్రసాద్ సింగ్, శ్రీ మంత్రియూనూరు ప్రమాణ స్వీకారోత్సవం ప్రారంభమైన తర్వాత ఎదిహేను నిమిషాలకు రాజభవనానికి వచ్చారు. వారు తర్వాత ప్రమాణస్వీకారంచేశారు.

నేడు ప్రమాణస్వీకారంచేసిన కొత్త ప్రభుత్వ సభ్యులివీరు: మంత్రులు: హరిహర్‌సింగ్ (ఇండిపెండెంట్), అహ్మద్ కరీమ్ (ఇండిపెండెంట్), సత్య నారాయణ్ శర్మ (మాజీ ఎం.ఎల్.సి.) మహంతరామ్ కిషోర్ దాస్ (మాజీ జె.కె.డి) పూనీతంత్రి విరువా (ఇండిపెండెంట్, పాలీహన్‌దా (జార్ఖండ్), మహంతనుల దేవ్‌గిరి (మాజీ జె.కె.డి), నిరంజన్ జాన్ (ఇండిపెండెంట్), మహమ్మద్ హోసేన్ (మాజీ ఎస్.ఎస్.పి.), రామతంత్ర యాదవ్ (మాజీ ఎస్.ఎస్.పి), రామ్ నగినా సింగ్ (మాజీ ఎస్.ఎస్.పి.).

సహాయ మంత్రులు: సుస్తాన్ అలీ (మాజీ జె.కె.డి.), ఎస్. ఎం. అబ్దుల్లా (మాజీ కమ్యూనిస్టు పార్టీ), అజ్వల్‌సింగ్ (మాజీ జె.కె.డి.) హర్దుణ్‌నాథ్ (మాజీ కాంగ్రెసు), కేశవ ప్రసాద్ సింగ్ (మాజీ క్రాంతిదళ్), మహావీర్ ప్రసాద్ యాదవ్ (మాజీ ఎస్.ఎస్.పి.). మహావీర్ ప్రసాద్ (మాజీ ఎస్.ఎస్.పి) నిరుపేటిగా (మాజీ కాంగ్రెసు). బి. పి. జయహార్ (మాజీ కాంగ్రెసు) భాష్కరి దొరాసియా (స్వతంత్ర) మరియు మంత్రి (మాజీ జనసంఘం). రామినిసింగ్ (మాజీ ఎస్.ఎస్.పి.) రామ్ దుర్బీ ప్రసాద్ (మాజీ జనసంఘం)

ఉపమంత్రులు: బోహన్‌లాల్ జెస్ (స్వతంత్ర) భగత్ మహ్మ జార్ఖండ్.) శ్యామ్ నిషేకానంద గిరి (మాజీ ఎస్ పి.)

మంత్రులుగా సాధువులు

పాట్నా, ఫిబ్రవరి 5 బీహార్ ప్రభుత్వ సభ్యులుగా నేడు ప్రమాణ స్వీకారం చేసిన కొత్త మంత్రులు, ఉపమంత్రులలో ముగ్గురు సాధువులు వున్నారు.

వారిలో ఇద్దరు మాజీ జార్ఖండ్ పార్టీ సభ్యులు. వారిలో మహంత్ రామకిషోర్ దాస్, ఖుష్వాహ్, ముఖ్యమంత్రిగా, ఉప మంత్రులుగా నియమితులైనవారు.

స్వామి నిషేకానంద కూడా సాధు మంత్రులలో మరొకరు. ఈయన మాజీ సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు. ఈయన ఉపమంత్రి అయ్యారు.

మహంత్ సుభద్రగిరి కాషాయ వస్త్రాలను ధరించారు. మిగిలిన ఇద్దరు మంత్రులు తమ తెగల సంప్రదాయాలకు అనుగుణంగా సన్యాసి దుస్తులను వేసుకున్నారు.

బీహార్ అడ్వకేట్ జనరల్ రాజీనామా

బీహార్ అడ్వకేట్ జనరల్ శ్రీ ఎస్.ఎన్. నారాయణ్‌సింగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు నిన్న రాజభవన్ వర్గాలవారు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండల్‌కు ప్రాసిన లేఖలో తరిగి అనుకు అడ్వకేట్ జనరల్ పదవికి రియాజీనామాను గురించి ఆలోచించవలసిన అవసరం కలదు.

ముఖ్యమంత్రి పదవికి శ్రీ మండల్ అప్పుడు కాదని మాజీ గవర్నరు శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగారికి శ్రీ వారాయణసింగ్ లేఖ రాసి సలహా యిచ్చారు.

పిస్టల్ ప్రేల్చిన ప్రధాని ఇందిర

ఐ ఎస్.ఎస్. పైమాయి, ఫిబ్రవరి 5. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న సాయంత్రం ఐ. ఎస్. ఎస్. పైమాయి నౌకలో ప్రయాణిస్తూ విన్యాసార్థం పిస్టర్‌ను ప్రయోగించి చూచారు.

ఆమె మొట్టమొదట పిస్టల్‌ను పట్టుకొనడానికి ఇబ్బందిపడ్డారు. కాని తర్వాత ఆమె పాయింట్ 38 రివాల్వర్ నుండి అరు షాట్లు ప్రేల్చారు.

రియరు అడ్మిరల్ కొన్లా, ఇతర అధికారులుకూడా షూటింగ్ విన్యాసంలో పాల్గొన్నారు.

విమానం శ్రీమతి గాంధి తన అనుకూల అధికారులు. నౌకోద్యోగుల అనుకూల మధ్య ఇగిలి "టగ్ ఆఫ్ వార్" పోటీని తిలకించారు. పత్రికా ప్రతినిధులు పనే తంగా గల ప్రధానిని విరోధిలంగా పోరాడినది కాని, ఆమెయిన్ని కొంచెపరిచ కొంటుంది.

విన్నర్రాత్రి శ్రీమతి గాంధి నౌకోద్యోగుల పాటలచ్చికి కూడా హాజరైనారు.



వాణిజ్యం, అభివృద్ధిపై సమితి ఆధ్వర్యాన ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ మహాసభకు ప్రధాని ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేస్తున్నదృశ్యం

చలిగాడ్పులవల్ల 20 మంది మృతి

హజారీబాగ్, ఫిబ్రవరి 5—బీహార్‌లోని హజారీబాగ్ జిల్లాలో చలిగాడ్పులవల్ల ఇప్పటికి 20 మంది మరణించారు.

హజారీబాగ్ పట్టణంలో ఆరు గురు, శ్రీ జిల్లాలో పదిగురు మరణించారు. మిగిలిన వారు జిల్లాలో మిగతా ప్రాంతాలలో మరణించారు.

ఉపిరోయిన వారిలో ఎక్కువమంది వృద్ధులు, రోగులు వున్నారు.

జాతీయ పరిషత్ మంత్రులలో లఘు పరిశ్రమ తగిన ప్రాతినిధ్యం ఇవ్వవలసినదిగా లఘు పరిశ్రమల సమాఖ్య కార్యవర్గం నిర్ణయం పిలుపునిచ్చుట తీర్మానం చేసినట్టు మద్రాసు వార్త.

సైగాన్‌లో తిరిగి సంకులసమరం

నగరంనుంచి భీతావహులైన వేలాది పౌరుల వలస

అమెరికన్ మెరైన్ స్థావరంపై హానోయ్ సేనల దాడి ప్రారంభం

సైగాన్, ఫిబ్రవరి 5— సైగాన్ సెంటర్ మార్కెటుకు మైలుదూరంలో నేడు ప్రభుత్వ సేనలకు, వియత్కాంగ్ గెరిలాలకు మధ్య సంకుల సమరం ప్రారంభం కావడంతో వేలాది పౌరులు నగరం విడిచి పారిపోతున్నారు.

దక్షిణ వియత్నాం మారుమూల ప్రాంతంలోని ఖోహ్ వద్ద గల అమెరికా మెరైన్ స్థావరంపై ఉత్తర వియత్నాం సైనికులు నేడు పెద్ద ఎత్తున దాడులు ప్రారంభించినట్టు అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

భీతావహులైన వందలాది ప్రజలు తమ కుటుంబాలతో నగరం విడిచి పారిపోతున్నారు.

ఒక భవనంలో పై అంతస్తులో తీవ్ర పోరాటం జరుగుతుండగా క్రింది అంతస్తు నుంచి ప్రజలు పారిపోయారు.

ఈ ప్రాంతంలోకి నేటి ఉదయం బొద్ధ శిక్షిత వేలి మనుషులు ధరించిన 70 మంది వియత్కాంగ్ గెరిలాలు ప్రవేశించినట్టు ఒక బద్యోగి చెప్పాడు.

ఆ ప్రాంతమంతా పెద్ద మంటలు ప్రజ్వరిల్లినవి.

వియత్కాంగ్ రేడియో ప్రకటన

ప్రస్తుత దాడులను "తుది దశలో" సాధించేవరకు కొనసాగించగలమని వియత్కాంగ్ రేడియో విన్నర్రాత్రి ప్రకటించింది.

దక్షిణవియత్నాంలో కాంతి, స్వాతంత్ర్యాలను నెలకొల్పాలని తాము కోరుకున్నట్టు ఆ రేడియో పేర్కొన్నది.

తమను పట్టుకున్న వియత్కాంగ్ గెరిలాలపై విచారణ ప్రారంభించిన ఎడలో అమరికేశుకున్న వారిపట్ల కూడా అదే న్యాయమే గైకొనగలమని ఆ రేడియో హెచ్చరించింది.

వియత్కాంగ్ పోరాటాన్ని నిలిపి వేయవలసిందిగా అమెరికా వైపు నిలబడి తీసుకొని రావాలని ప్రయత్నించిన శాంతికాముకులకు, అమెరికన్ ప్రజలకు ఆ రేడియో ఎన్నిక్తి చింది.

వియత్కాంగ్ గెరిలాలు చిన్నపై నుంచి రాకెట్లు ఉపయోగించారు. టాంకులు వేగంగా రావడంతో ఇరువైపు రాయబారులు కలిసేటట్లు ఒక కారు ఎదురెదురు వారిపోలేనివచ్చింది.

సైగాన్ పోలీసు అంతర్జాతీయ విభాగపు కార్యాలయం వారి నివాస గృహాలలో తలదాచుకొంటున్నారు.

ప్రభుత్వ ఎయిరులు అన్నిటా ఎగిరినవి కాబట్టి రక్షణలు అవలేదు.

ఇలాగే జరిగిన పోరాటంలో రాజధాని పొలుకు గాయపడిన ఒక పోలీసు ఉద్యోగి చనిపోయాడు.

పోరాటం జరుగుతున్న ప్రదేశానికి రెండు కిలోమీటర్ల దూరంలో వున్న వియత్నాం దేశీకాపీ కేంద్రంలో గాయపడిన పౌరులు చికిత్స పొందుతున్నారు.

అమెరికా స్థావరంపై దాడి

సైగాన్, ఫిబ్రవరి 5— దక్షిణ వియత్నాంలో మారుమూల వున్న అమెరికా మెరైన్ స్థావరంపై ఉత్తరవియత్నాం సైనికులు నేడు తెల్లవారు ఝామున పెద్దఎత్తున దాడి ప్రారంభించినట్టు అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు.

ఇది మరొక పెద్ద దాడికి వాంది కాగల దని భావిస్తున్నారు.

సైగాన్‌కు ఈశాన్యదిశగా 420 మైళ్ళ దూరంలో గల ఈ స్థావరంపై పోరాటం జరుగుతున్నట్టు నేటి ఉదయపు వార్తలు అందాయి.

గత వారంరోజులుగా జరుగుతున్న పోరాటంలో ఉత్తర వియత్నాం సైనికులకాని, గెరిల్లాలకాని 16 వేల మంది మరణించారని, ముత్రాత్యాలకు చెందినవారు 477 మంది మరణించారని అమెరికా సైనిక ప్రతినిధి నేడు వెలడించాడు.

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, వియత్నాం కమ్యూనిస్టులు గణనీయమైన సైనిక విజయాలను సాధించకుండా మిత్ర రాజ్యాలు అరికట్టగలవన్న ఆశలను తీసివేసినట్టు వర్యలను గురించి తాను ఆలోచిస్తున్నాను. అప్పటివరకు ప్రాంతంగా పుండాలను దూర్చాల్సిన తమ మిత్ర రాజ్యాలకు అమెరికా ప్రోత్సాహాన్ని ఇస్తున్నట్టు పేర్కొన్నారు.

ఈ ఇంటర్వ్యూలో రక్షణ మంత్రి మెక్‌నమారా కూడా పాల్గొన్నారు.

వియత్నాం ప్రజలకు గెరిల్లాల విజ్ఞప్తి

హాంకాంగ్, ఫిబ్రవరి 5 — స్వతంత్ర ప్రజాస్వామ్య, శాంతియుత, సౌభాగ్యవంతమైన దేశ నిర్మాణానికి ప్రజలు సమాయత్తం కావాలని వియత్కాంగ్ వాయిస్ రేడియో విన్నవి తిరిగి విజ్ఞప్తిచేశారు.

జాతీయ విమోచన పంపుటకు కేంద్ర కమిటి మొన్న నడుపబడిన ప్రజలను హానోయి రేడియో నిన్న రాత్రి ప్రసారం చేసింది.

అమెరికా, సైగాన్ ప్రభుత్వం అరి వలలో వున్న ప్రాంతాల ప్రజలు శాంతి స్వాతంత్ర్యాలను సాధించడానికి సాయుధ తిరుగుబాటు చేయాలని వియత్కాంగ్ వాయిస్ రేడియో విన్నవించింది.

దక్షిణ వియత్నాం సైనికులు, సమస్త పక్షాలవారు కూడా తమ యుద్ధానికి తరలివచ్చి తమ ఆశయాలకు కలిసి పోరాడాలని కోరారు.

ఈ ఉద్యోగుల ఉత్తర్వులను పక్కనపెట్టి అమెరికా, దాని మిత్ర రాజ్యాల సేనలకు వియత్కాంగ్ వాయిస్ విజ్ఞప్తిచేశారు.

అంతర్జాతీయ సంస్థలకు దక్షిణ వియత్నాం విజ్ఞప్తి

సైగాన్, ఫిబ్రవరి 5— ఇటీవల కమ్యూనిస్టుల దాడివల్ల పౌరులకు నిరాశ్రయులు గురి అవుతున్నారని, ఈ సమస్యలను ఎదుర్కొనడానికి తమకు సహకరించవలసిందిగా దక్షిణ వియత్నాం నిన్న మిత్ర దేశాలను, అంతర్జాతీయ సహాయ సంస్థలను విజ్ఞప్తిచేసింది.

ఈ అర వియత్నాం, జాతీయ విమోచన సంఘటనలు ఆగాని యుద్ధ పరిస్థితులను సాధారణ తీసుకొని దక్షిణ వియత్నాం ప్రజలు అమానవీయ పద్ధతులకు గురిచేయబడ్డారని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

గెరిల్లాల ఎత్తుగడలు

దక్షిణ వియత్నాం పరిధులలో తాము ప్రారంభించిన దాడులలో కొంత మేరకు ప్రజలను ఆకర్షించగలిగామని వియత్కాంగ్ ప్రకటించారు.

ఇరాక్ ప్రకటన

వియత్నాం పరిధిలో సమస్యను తీర్చడానికి హానోయి ప్రభుత్వం సంప్రదింపులకు తమ సిద్ధమని తెలిపింది. హైపాంగ్ లో జరిగిన బాంబుదాడిని "పిరికి చర్య"గా అమెరికా విశేషాలు ముత్రాత్మకమని పేర్కొన్నది.

అమెరికా సమాధానాలకు పరిణామాలు లేవని ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నారని మాస్కోలో పేర్కొన్నారు.

ఇరాక్ ప్రకటనలో వియత్నాం సమస్యకు పరిష్కారం కనుగొనడానికి అమెరికా ప్రయత్నించినట్టు అయితే అన్నారు.

ఫిలిప్పీన్స్ ప్రకటన

మనీలా, ఫిబ్రవరి 5— వియత్నాం సమస్యకు పరిష్కారం కనుగొనడానికి ఫిలిప్పీన్స్ ప్రయత్నిస్తుందని ఫిలిప్పీన్స్ విదేశాంగ శాఖ మంత్రి నార్సిసో రామోస్ ప్రకటించారు.

కమ్యూనిస్టుల బలం

దక్షిణ వియత్నాంలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటంలో వియత్కాంగ్, ఉత్తర వియత్నాం సేనలలో సుమారు మూడు వంతుల మంది దక్షిణ వియత్నాంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందినవారని అమెరికా సైనిక వర్గాలవారు తెలిపారు. 2059 మంది గాయపడినవారు, 7 వేల మంది దక్షిణ వియత్నాంవారు మరణించారని, 2059 మంది గాయపడినవారు, 65 వేల మంది సైనికులు, గెరిల్లాలు యుద్ధంలో చనిపోయారని అయన ఒక పత్రికా గోష్ఠిలో వివరించారు.

రెండవ వారి దాడి జరగలేదని, తాము జాగ్రత్తగా లేనందువల్ల జరగలేదని తెలియజేశారు.

సైగాన్‌లో ఇప్పటికి 600 నుండి 700 మందివరకు గెరిల్లాలు చొచ్చుకువచ్చినట్టు తాము అనుమానిస్తున్నట్టు అయన చెప్పారు.

హోహోలో ఆకలి

దక్షిణ వియత్నాం, జాతీయ విమోచన సంఘటనలు ఆగాని యుద్ధ పరిస్థితులను సాధారణ తీసుకొని దక్షిణ వియత్నాం ప్రజలు అమానవీయ పద్ధతులకు గురిచేయబడ్డారని అయన పేర్కొన్నారు.

గెరిల్లాల ఎత్తుగడలు

దక్షిణ వియత్నాం పరిధులలో తాము ప్రారంభించిన దాడులలో కొంత మేరకు ప్రజలను ఆకర్షించగలిగామని వియత్కాంగ్ ప్రకటించారు.

శ్రీ అశోక్ ఘోష్ తిరుగుబాటుకు కారణం

మంత్రిపదవి లభించకపోవడమేనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 5—

అశోక్ ఘోష్‌ను మంత్రివర్గంలోకి తీసుకోనందువల్లనే ఆయన ఇప్పుడు తన మంత్రి పదవిని పదిగొట్టడానికి యత్నిస్తున్నాడని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు.

శ్రీ అశోక్ ఘోష్‌పై కిరణ్ దివ్యాన హరణకు పంపించిన కేసు విచారణకే కలదని. దాన్ని ఉపసంహరించుకోనడానికి తాను అంగీకరించడమే కాదు తన మంత్రిపదవిని పదిగొట్టడానికి ఆయన యత్నించడానికి ఒక కారణమని డాక్టర్ పి. సి. ఘోష్ తెలిపారు.

డాక్టర్ ఘోష్ నిన్న రాత్రి ఒక పత్రికా ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

"శ్రీ అశోక్ ఘోష్ కార్యకలాపాలను గురించి ఇప్పటివరకు నేను ఎట్టి ప్రకటన చేయలేదు.

శ్రీ అశోక్ ఘోష్‌ను మంత్రివర్గంలోకి తీసుకోనవలసిందిగా ఇరువు దూరాలు నన్ను కోరాయి. ఆయనపై కోర్టులో వ్యభిచారాలకు సంబంధించి కేసు విచారణలో వున్నందువల్ల ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోనజాలనని నేను వారికి స్పష్టం చేశాను. ఆ కేసును ఉపసంహరించుకోనవలసిందిగా వారు కోరారు. అయితే ఏ అభ్యర్థనను నేను అంగీకరించలేదు అందువల్ల కాంగ్రెసు వారు ప్రమాణకేసును ఉపసంహరించి నా మంత్రివర్గాన్ని పడగొట్టడానికి ఇప్పుడు యత్నిస్తున్నారు.

"క్యాబినెట్‌లో ఎస్టిమేట్ కమిటీ కాంగ్రెసు పక్షపు సభ్యుల పేరును కాంగ్రెసు వ్యవహారాలవారు, పక్ష కాంగ్రెసు కమిటీ సభ్యులు, కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీ పక్షపు శ్రీ అతుల్య ఘోష్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల సేన్ అభ్యర్థించగా మాచించిన పేరుయిం ఈ సందర్భంలో ఆదుపరిచ్చాన్నాను

ఫిబ్రవరి 16 వ తేదీన సమ్మె

ఇరువు జాతీయపక్షాలు 14 వ తేదీన సమ్మెకు పిలుపు నిచ్చాయి. పశ్చిమబెంగాల్‌లో ఫిబ్రవరి 16 వ తేదీ హర్తాళ్ జరుగుతుందని కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ అతీన్ చక్రవర్తి నిన్న ప్రకటించారు.

బంగ్లాదేశ్ ప్రాంతంలో ప్రారంభించిన కాపు సోలంపుకు సంబంధంలో భాగంగా 14 వ తేదీన "విద్యార్థులు" అనేదు కాగలదని శ్రీ చక్రవర్తి పేర్కొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సమావేశం

పాట్నాలో ప్రారంభం

పాట్నా, ఫిబ్రవరి 5 — భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సమావేశం నిన్న ఇక్కడ కార్యాలయంలో శ్రీ ఎస్. ఎ. డాంగే అధ్యక్షతన ప్రారంభమైనది. ఈ సమావేశంలో చేయవలసిన కార్యక్రమాలపై చర్చించి, రాజకీయ తీర్మానం, పార్టీ నియమావళికి సవరణలు మొదలైన అంశాలను గురించి చర్చిస్తున్నారు.

కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఏప్రిల్ తేదీన ఇక్కడి ప్రారంభం కావడానికి ముందుగానే ఈ దాన్యమంతా పద్దెనిమిదవ జాతీయ సమితి సభ్యులు శ్రీ మోహన్ సింగ్ నిన్న కార్యాలయం పత్రికలవారికి చెప్పారు.

రాజకీయ నివేదిక, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత వివాదాలు, పార్టీ నియమావళిలో సవరణలు మొదలైన అంశాలు గురించి ఈ సమావేశంలో చర్చ అయినట్టు అయన చెప్పారు.

రాష్ట్రంలో ఏకరూపమైన జీతాలు

ఉద్యోగం సప్లయి చేయవలసివుంటుందని ఆహార శాఖా మంత్రి శ్రీ సిండె వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5— కేంద్ర పథకం ముఖ్యంగా కేరళలో కమ్యూనిస్టు పక్షపు పరిపాలన చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాయకష్టాలు తగ్గించేస్తున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ అన్నా సాహెబ్ షిండే పత్రికలకు చెప్పారు.

నేడిక్కడ పత్రికా సమావేశంలో మంత్రి శ్రీ పి. వి. రాజు, ఉపమంత్రి ఉద్యోగులతో చర్చలు జరిపిన అనంతరం శ్రీ షిండే ఎత్తిన ఆరోపణలు మీడియాకు కేంద్రానికి ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ వారుగా కేరళ పన్నులకు తగ్గ పంపిణీ కమ్యూనిస్టు పరిపాలన ఉద్యోగులన్న ఆహారాన్ని వ్యక్తం చేశారు.

కొన్ని రాష్ట్రాలలో పంటకు చెల్లించే ధరలు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువగా ఉన్నాయని, ఇలా జరగడం ఆహార పథకాన్ని దెబ్బతీస్తుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో పెరిగిపోతున్న ధరలకు సంబంధించి ఇంకా ఎన్ని పనులు కేంద్ర ప్రభుత్వం చేయవలసి వుందని ఆయన అన్నారు.

శ్రీ పి. వి. రాజు రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ పి. శ్యామ్ సుందర్, ఆహార మరియు వ్యవసాయ ఉద్యోగులు కలుసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళన్ మహాసభలు

తెనాలి — ఫిబ్రవరి 9, 10 తేదీలలో

అధ్యక్షులు: ఆచార్య రంగా (రాష్ట్ర మంత్రిపార్టీ అధ్యక్షులు)

ప్రారంభకులు: శ్రీ అజ్. ఎన్. సింగ్ దేవ్ (ఒరిస్సా ముఖ్యమంత్రి)

ఉపన్యాసకులుగా ఒరిస్సా ఆరోగ్య మంత్రి శ్రీ సూర్యకి రామశేషయ్య, ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ గొట్టు అప్పన్న, యం పి. వాయు శ్రీ రామ ప్రభాసింగ్ తదితరులు విచ్చేయు ఈ మహాసభలను ప్రజా సేవకు పేరుపొందిన పార్టీవి జయప్రదం చేయగోరెయు

ఆహ్వాన సంఘం.

1968 ఫిబ్రవరి 6 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మాఘ శుద్ధ అష్టమి
అష్టమి రా 5.47 భరణి రా 11.26
వర్జ్యం: ఉ 7.31 నుంచి 9.14 వరకు

1968 ఫిబ్రవరి 7 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరి
మాఘ శుద్ధ నవమి
నవమి పూర్తి కృత్తిక రా 2.06
వర్జ్యం ఏ 12.46 నుంచి 2.32 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ఎందుకిన్ని పార్టీలు?

ఇండియన్ ప్రజాస్వామ్యం ఎటువైపు పోతున్నది? అరాజకం వైపు కాదుకదా? దేశంలో రాజకీయ పరిణామాలను గమనిస్తున్న వారికి ఈ భయం. ఈ ఆందోళన కలగక తప్పదు.

ముఖ్యంగా కడచిన జనరల్ ఎన్నికల తర్వాత దేశంలో దాదాపు సగం భాగంలో రాజకీయమైన అస్థిరత ఏర్పడింది. పెక్కు రాష్ట్రాలలో ప్రభుత్వాలు వస్తున్నాయి. పోతున్నాయి. కొన్ని చోట్ల రాష్ట్రపతి పరిపాలన. మధ్యంతరం ఎన్నికలు తప్ప గత్యంతరం లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ అస్థిమితత్వం కారణంగా పరిపాలనా సౌష్ఠవం దెబ్బతిని పోతున్నది.

ఈ శోచనీయ పరిస్థితికి ఒక కారణం రాజకీయపక్షాల బాహుళ్యమని నిస్సందేహంగా చెప్పవచ్చు. రెండుకాదు, మూడుకాదు, నాలుగుకాదు, ఏ రాష్ట్రంలో చూచినా లెక్కకు మించినన్ని పార్టీలు. ఒక్క పశ్చిమ బెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రంట్‌లోనే పద్నాలుగు పార్టీలున్నవంటే, మొత్తం దేశంలో ఎన్ని పార్టీలు — స్థానికమైనవి, జాతీయమైనవి — వుండి వుండాలి?

ఇందువల్ల ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రావడం లేదు. పార్టీల కలయికలైనా శాసన సభ్యుల శాఖా చంక్రమణాలతో పటుమని పదినాళ్లు నిలవలేక పోతున్నవి. మధ్యంతరం ఎన్నికలు జరిపినా ఈ సమస్య పరిష్కారం కాగలదని తోచదు. తిరిగి ఏ పార్టీకి మెజారిటీ రాకపోవచ్చు. వచ్చినా, శాసనసభ్యులు పార్టీలు మారిడం యథావిధిగా కొనసాగితే యథావిధి స్థితే తప్పకపోవచ్చు.

ఈ సమస్యకు ఒక పరిష్కారమార్గాన్ని జనసంఘం నాయకుడు శ్రీ బలరాజ్ మధోక్ మొన్న సూచించారు. ఇన్ని పార్టీలు కాకుండా నిస్పష్టమైన విధానాలు కలిగిన మూడో, నాలుగో పార్టీలు మాత్రమే వుంటే ఈనాటి అనిశ్చిత వాతావరణం తొలగిపోగలదని ఆయన అభిప్రాయపడారు.

శ్రీ మధోక్ సూచనను కొట్టివేయవలసిన పనిలేదు. మేమిదే అభిప్రాయాన్ని ఇదివరలో పెక్కుసార్లు మా సంపాదకీయాలలో సూచించాము. పార్టీల బాహుళ్యం ప్రజాసామాన్యాన్ని గందరగోళ పరిచడమే కాదు; ప్రజాస్వామ్యానికే ఎసరుపెట్టే విధంగా రూపొందుతున్నది.

దేశంలో రాజకీయాలు సూటిగా చూస్తే అతివాద, మితవాద, మధ్యమ వాదాలుగా విడిపోయి వున్నాయి. ఈ మూడు వాదాలకు ప్రాతినిధ్యం వహించే మూడు పార్టీలు కాకపోయినా, నాలుగైదు పార్టీలైనా రూపొందితే ఈ నాటి గందరగోళం చక్కబడవచ్చు.

జనసంఘం నాయకుడు శ్రీ మధోక్, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ మీనూ మసానీ స్వయంగా అంగీకరించినట్టు, ఆ రెండు పార్టీలకు ఆర్థిక, ప్రదేశాగత విధానాలలో చాలా పోలికలున్నాయి. రెండూ మితవాద విధానాలను అభిమానించేవే. అయినప్పుడు అవి ఎందుకు సమైక్యతం కాగూడదు? పైన పేర్కొన్న ఉభయ నాయకులు ఎవరికి వారు ఇందులకు తమ సుముఖతను వెలబుచ్చుతున్నారు. కాని, ఇతర నాయకులు విముఖంగా వుండడంవల్లనో ఏమో సంలీనం సాధ్యంకాకపోవడంలేదు. శ్రీ మసానీ మద్రాసులోని ఏ ఎం కె. నుకూడా కలుపుకోవాలని తామిద్దరిలో యత్నించినట్టు చెబుతున్నారు. ఇదే విధంగా, ఇంకా రకరకాల పేరతో మితవాద పక్షాలు దేశంలో వున్నాయి. ఇవన్నీ కలిసి ఒక పార్టీగా రూపొందడం మంచిదికాదా?

అలాగే కాంగ్రెస్ సోషలిజం కంటె భిన్నమైన, అతివాదానికి చెందిన సామ్యవాదాన్ని విశ్వసించే ప్రజా సోషలిస్టు పార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, ఫార్వర్డు బ్లాక్ ఇంకా ఏవేవో వున్నాయి. ఇవి కూడా కలిసిపోవడం వాంఛనీయం కాదా?

కాంగ్రెసు వున్నది. దాని సభ్యులందరు దాని విధానాలను విశ్వసిస్తున్నవారు కాదు. దాని ఆవిడి. భువనేశ్వర్ తీర్మానాలలో కించిత్తయినా నమ్మకంలేని వారు ఎందరోవున్నారు. అలాగే, దాని సోషలిజం చాలదని. మరింత అతివాదాన్ని అనుసరించాలని నమ్మే తీవ్రవాద వర్గం కూడ ఒకటి వున్నది. వారు, వీరుకూడా కాంగ్రెసు నుంచి విడిపోయి ఎవరి భావాలకు సరిపడిన పార్టీతో వారు చేరిపోవడం వారికి, సంస్థకు కూడా శ్రేయస్కరం కాదా?

ఇక పోతే, కమ్యూనిస్టు పార్టీలు — శ్రీ మధోక్ సూచించినట్టు — విడిగా వుండిపోతాయి. వాటిలో వాటికి ఏ మితవాద, అతివాద విభేదాలున్నా, ప్రజాస్వామ్యంలో విశ్వాసం కల వారెవ్వరు వాటితో చేరడం సాధ్యం కాదు. ఒకవేళ చేరదలిస్తే తమ తమ పార్టీల నుంచి రాజీనామా లిచ్చి వాటితో చేరడం మంచిది కాని, ఇప్పటివలె కేవలం కాంగ్రెసు పట్ల విద్వేషంతో, కమ్యూనిస్టు పార్టీలతో అవకాశవాదపు పొత్తును పెట్టుకొనడం పూర్తిగా గర్హించదగింది.

ఏమైనా, ఇటువంటి రాజకీయ పరిణామమేదో దేశంలో వస్తే తప్ప ప్రస్తుతం మనం చూస్తున్న దైనందిన సంక్షోభాలనుంచి మనకు ముక్తిలేదు. బ్రిటన్‌లో కన్సర్వేటివ్, లేబర్ పార్టీలు రెండే వున్నాయి. అమెరికాలో రిపబ్లికన్, డెమొక్రాటిక్ పార్టీలున్నాయి. అంటే, వేరే పార్టీలు అసలే లేవనికాదు. కాని ఎన్నికలలో ముఖాముఖి డీకొనగల పార్టీలు రెండేనే మాత్రమే అమెరికా, బ్రిటన్‌లలో వున్న కారణంగా, అక్కడ ఒక పార్టీతో విసుగెత్తిన ప్రజలు మరొక పార్టీని గెలిపించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని స్థాపించుకొనడానికి వీలుకలుగుతున్నది. మన దేశంలో మొన్నటి వరకు కాంగ్రెసు ఒక్కటే గణించదగిన పార్టీ కావడంవల్ల రాజకీయ సుస్థిరతకు భంగం లేకుండా వుంటూ వచ్చింది. ఇప్పుడు దాని ప్రాబల్యం తగ్గిపోయి, తామర తంపరగా పార్టీలు బయలుదేరినందువల్ల, పోను పోను అస్థిరత్వం పెరిగి ప్రజాస్వామ్యమే అనుమానాస్పదం కాగలపరిస్థితి రూపొందుతున్నది. శ్రీ మధోక్, శ్రీ మసానీల ప్రకటనల వల్ల రాజకీయపు "పొలరైజేషన్" కనీసం మితవాద పక్షంతోనైనా ప్రారంభమైతే బాగుండునన్న ఆలోచన కలుగుతున్నది.

బెంగాల్ కాంగ్రెసు

పశ్చిమ బెంగాల్‌లో ఘోష్ మంత్రివర్గం మరొకసారి అనిశ్చిత స్థితిలో పడింది. యునైటెడ్ ఫ్రంట్ స్వయంగా తాను చేయలేనివిని— ఘోష్ మంత్రివర్గ పతనాన్ని— కాంగ్రెసు వాదులలోని అనైక్యంవల్ల సాధించగలిగేటు కనిపిస్తున్నది.

ఘోష్ మంత్రివర్గంలో కాంగ్రెసు చేరిన నాడే అతుల్‌తోష్ ఘోష్ అనే ప్రబుద్ధుడు తాను కాంగ్రెసునుంచి విడిపోగలనని బెదరించాడు. ప్రస్తుతం కాంగ్రెసు— డెమొక్రటిక్ ఫ్రంట్‌ల సమ్మేళనానికి శాసనసభలో వున్న మెజారిటీ స్వల్పమైనది. అందుచేత ఏ కొద్దిమంది కాంగ్రెసు సభ్యులు చీలిపోయినా, మంత్రివర్గ పతనం తప్పదు.

అతుల్‌తోష్ ఘోష్ తనకు మంత్రివర్గంలో స్థానం దొరకనందునే ప్రభుత్వ పతనానికి ప్రయత్నిస్తున్నాడని, అతనిపై ఏవో కేసులున్నందునే తాను అతనిని మంత్రివర్గంలోనికి తీసుకోలేదని ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ ప్రకటించారు. దీన్ని శంకించవలసిన అవసరం లేదు. ఎవరు అవకాశవాదో, ఎవరు కాదో చెప్పడం ఈ నాడు కష్టమైపోతున్నది.

ఏమైనా, అతుల్‌తోష్ ఘోష్‌ను కాంగ్రెసు నుంచి సస్పెండ్ చేయడంలో బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు మంచిపనే చేసింది. దీనివల్ల ప్రస్తుత మంత్రివర్గం పడిపోయే ప్రమాదం లేకపోలేదు. కాని, బెదిరించిన వారందరికి పదవులిచ్చి మంత్రివర్గాన్ని నిలుపుకొనడం కంటె ఇదే మంచి పద్ధతి.

తొలి నుంచి, ఇట్టి అవకాశవాదులను పెంచి పోషించుకుంటూ రావడంవల్లనే కాంగ్రెసు పెక్కు రాష్ట్రాలలో ఈ నాటి హీనస్థితికి దిగజారింది. సంఖ్యాబలాన్ని సంస్థ బలంగా పొరబడినందువల్లనే కాంగ్రెసు వీర్యోర్వి మైపోతున్నది. పదవీ వ్యామోహితులను, నిలకడలేని వారిని, స్వార్థపరులను, తన సిద్ధాంతాలలో విశ్వాసం లేని వారిని ఎంత త్వరలో వదిలించుకుంటే కాంగ్రెసు సంస్థకు అంత మంచిది.

గోవధ నిషేధ సమస్య — ఉచితానుచితాల పరిశీలన

గోహత్య మన దేశంలో తప్ప అన్యదేశాలలో లేదు. మన దేశంలోనైనా హిందువులకే అది పరిమితం. హిందువులలో సయితం మొదటి నాలుగు కులాల వారికి అది పరిమితం. హిందూసంఘానికి వెలవల జైన, పారశీ మతస్థులు మాత్రమే గోవు పట్ల భక్తి చూపుతూ వుంటారు.

ఈ గోహత్య మన దేశంలో ఎప్పుడు ప్రారంభమైంది? ఎందుకు ప్రారంభమైంది? పెక్కుమంది భావించినట్లు ఇది పూర్వాచారం కాదు. వేదకాలంలో గోహత్య లేదు; ఇతిహాసాల కాలంలో లేదు; పురాణాల కాలంలో లేదు; దాదాపు క్రీస్తు శకం రెండో మిలీనియం వరకు కూడా లేదేమో! ఈ ప్రాంతాలకు చెందిన భక్తులు తమ "ఉత్తర రామచరిత్ర" వంటి ఇదివ విద్యార్థుల మధ్య జరిగిన సంభాషణలో గోవధ ప్రసక్తి తీసుకు వచ్చాడు.

"వశిష్ఠులవారు పిచ్చేశారు కాబట్టి, ఈ పూట ఒక ఆడెడుమోత తెగుతుంది" అనే ధోరణిలో ఒక విద్యార్థి పలికగా "అయితే, అనక మునాంజా వస్తే ఎందుకు తెగలేదు?" అని రెండవ విద్యార్థి ప్రశ్నిస్తాడు.

"భూపతులు పిచ్చివీపుచ్చరే వారికి పరిగా గోమాంసాన్ని వడ్డిపెట్టారని" అని ఇందుకు మొదటి విద్యార్థి సమాధానం చెబుతాడు.

ఇక్కడి మనం గమనించవలసిన ముఖ్యాంశ మిదీ: భవభూతి కాలానికి గోమాంస భక్షణ ప్రసక్తి ఎత్తితే "పాపం తిమింగలాన్ని" అని చెప్పుడు మూసుకునే పరిస్థితులు విద్వన్మణులకు ఈ పద్ధతైన సంభాషణను తన నాటకంలో ఆయన ప్రవేశపెట్టి వుండేవాడు కాదు.

పూర్వకాలంలో గోమాంస భక్షణ పాపం కాదు పరిగా, దాన్ని ఒక మనిషిగా, ఒక గొప్పవంగా భావించేవారు. ఋగ్వేదంలో అతిథికి ఒక పర్యాయపదం "గోఘ్నుడు". ఎవరి రాకకు ఒక గోవు వధకు దారితీస్తుందో అటు గోఘ్నుడని దీని కార్థవర్యం. ఇంతే కాదు. వేదకాలంలో గోవును బలిపెట్టి చేసే "గోమేధ" ఒక గొప్ప యజ్ఞం తక్కిన వైదిక ఎదిశాలవికి స్థానమిచ్చిన మన విభుడు కన్నులు ఈ మాటను వెలవెయడం గమనార్హం!

ఇంతకు ముందు చెప్పినట్లు పురాణాలకాలంలో గోమాంస భక్షణ సర్వసామాన్యం. మహాభారతంలో అరణ్య, ద్రోణ, శాంతి పర్వాలలో గోమాంస భక్షణ ప్రసక్తి వున్నది. ముఖ్యంగా అరణ్యపర్వంలో రంతిదేవుడు రోజుకు రెండు వేల ఆవులను వరికించి, బ్రాహ్మణ సంతర్పణలు చేయించేవాడని వున్నది.

ఆ కాలంలో పప్పుకూడును తప్పిస్తే కూడుగా భావించేవారు. గోమాంసం లేని విందు అప్పటిలో విందు కానేకాదు. ప్రత్యేకించి వివాహ సందర్భాలలో పెళ్లి పిల్లలకోసం గోవులు జరిగేవి. వరించిన ఆ గోవు తుత్తుంగ్లు ధూపదీపాలను కూడా లెక్కచేయకుండా పరిగెత్తేవి. ఇలా పరిగెత్తడం కూడా ఒక ఆచారమే కూడా వచ్చేవారు. నేపాల్ రాజు ఎవరో పేరు ఇప్పటికి జరిగిన విప్లవానికి పూర్వం గోవధను నిషేధించినందున, బొంబాయి నుంచి ఒక పని గోవర్మాన్ని తిప్పేశారు.

ప్రాచీన భారత వర్షంలో గోమాంస భక్షణ ఎంత సర్వసామాన్యమో శ్రీ రాజేంద్రలాల్ "ఇండో-ఆర్యన్స్" అనే గ్రంథంలో వివరించారు. దీ ప్రచురణ ఉన్నదో, మొన్నటో కాదు: 1881లో, నాటి నుంచి. నేటివరకు ఆయన వాదాన్ని ప్రమాణంగా ఖండించగలిగినవారు లేరు.

గోమాంసభక్షణ పూర్వాచారంకాగా, గోవును అనే కొత్త ఆచారం ఎప్పటి నుంచి. ఎందుకు ప్రారంభమైందోనని శోధించి తెలుసుకొనదగ్గ విషయమే! ఈ విషయమై కొన్ని వెలవలు "ఆంధ్రజ్యోతి"లో ప్రాచీన కొత్త పిచ్చిదాలందమూ రి వ్రాసిన పరిశోధక వ్యాసాలు ఈ సందర్భంలో మా చదువరులకు జ్ఞాపకం చేయగోరుతూ ము ఈ ఎద్దుకుంటాడనే శ్రీ ముకుందీలాల ఒక చిన్న వ్యాసాన్ని వ్రాశారు. దానితో పాటు, గోవధ సమస్యపై మన మూడు వ్యాసాలను శ్రీ ఎ. వి. నా ఒక పంపుటగా వెలువరించారు. పుస్తకాన్ని ఒక ఉత్తమ పీఠికను ఆయన ఈ సంపుటికి కూడా రాశారు.

శ్రీ ముకుందీలాల్ చారిత్రక దృష్టి నుంచి వ్రాయగా, అన్యదృక్కోణాలనుంచి తక్కిన రచయితలు తమ వ్యాసాలను వ్రాశారు. మన దేశాన్ని నేడు ఎదుర్కొంటున్న ఒక తీవ్ర సమస్య అనేకంగ్యాలకు మూలమేకాదు: గోగణ సంఖ్యాధిక్యత కూడా, కడుపునిండా మేత దొరకని కారణాన ఎముకలు బయటపడగా, కళ్ళెత్తుకుంటూ, కళ్ళలో పాణాలను పెట్టుకుని, చివరికి దిక్కులేని బావు దున్నున్న గోసంతతి ఈనాడు మన దేశంలో కోకొల్లలుగా వున్నది. ఈ సమస్యను శ్రీ వి. ఎం. దండేకర్ వివరించగా, ఉత్తమ జాతి గోసంపద మనకు కావాలంటే ఇప్పటి వాని రకాలని తగ్గించుకోవలసిన అవసరతను శ్రీ ఎ. ఎం. షా వివరించారు. కాగా, గోవధను నిషేధించడం ఎంతవరకు శక్తి సమ్మతం కాగలదన్న ప్రశ్నను శ్రీ ఎస్. వి. సాఠే చర్చించారు. మన దేశం యోగక్షేమాల పట్ల, దాని భవిష్యత్తు పట్ల శ్రద్ధాళువులైన వారందరు తప్పక తలపవలసిన, చదవవలసిన తర్వాత చర్చించ దగవలసిన గ్రంథ మిది.

దాటి కీను తెస్తేనే పెక్కుమంది మండిపడగల విషయాలతో కూడిన ఈ గ్రంథాన్ని దేశ హితాన్ని కోరి, నిర్భీకంగా ప్రచురించిన లాల్వాని పబ్లిషింగ్ హౌస్‌వారిని మేము ప్రత్యేకించి అభినందిస్తున్నాము.

పూర్వకాలంలో వలె తిరిగి గోమాంసభక్షణ సర్వసామాన్యం కావాలని ఉద్గ్రంథ రచయితలు కోరడం లేదు కాక, ఇప్పటి గోవధతో సంఖ్యను తగ్గించుకోనకపోతే, ఇప్పటి వారికంటె పశువుల స్థానంలో ఉత్తమ జాతికి చెందిన దాటివి పోషించుకోనకపోతే అది మన ఆరోగ్యానికి దెబ్బ; ఐశ్వర్యానికి దెబ్బ. మన భవిష్యత్తుకే దెబ్బ కాగలదని చిరు హెచ్చరిక అందువల్ల మతోద్రేకాలతో కాక, శాస్త్రీయ దృక్పథం నుంచి ప్రశాంతంగా, సావకాశంగా ఈ సమస్యను పరిశీలించవలసిన అవసరం వున్నది. అందుకు ఈ గ్రంథం ఎంతగానైనా తోడ్పడుతుంది.

Cow Slaughter ed. by A. B. Shah. Rs 9-75 Lalvani Publishing House. 210 Dr. D. N. Road, Bombay-1.

వార్తలలోనివ్యక్తి

కాంగ్రెసు కొత్త కార్యదర్శి

శ్రీ ఎస్. ఎం. రామారావు



కాంగ్రెసు కొత్త కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. రామారావు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు స్వరాష్ట్రీ లో కుడి భుజం. మొన్నటివరకు ఇద్దరు ఒకే మంత్రివర్గంలో ఎలిచేశారు.

కాంగ్రెసు అధ్యక్షులైన వ్యక్తి స్వరాష్ట్రీయులైన తమకు కుడిభుజమైన వ్యక్తిని కార్యదర్శిగా నియమించడం కొత్త కాదు. దక్షిణ పట్టాభి కాంగ్రెసు అధ్యక్షులైనప్పుడు శ్రీ టి. వెంకట్రావును కార్యదర్శిగా నియమించు కున్నారు. అలాగే నెహ్రూ కాంగ్రెసు అధ్యక్షులైనప్పుడు కూడా యు. సి. బాలు కాంగ్రెసు కార్యదర్శులయ్యారు.

కాంగ్రెసు అధ్యక్ష పదవిని అలంకరించిన మొదటి కన్నడిగుడు శ్రీ నిజలింగప్ప కావడ్డుగాని, కాంగ్రెసు కార్యదర్శి పదవిని అలంకరించిన మొదటికన్నడిగుడు మాత్రం శ్రీ రామారావు కాదు శ్రీ యు. శ్రీనివాస మల్లయ్య 1951 లో శ్రీ నిజప్ప కాంగ్రెసు అధ్యక్షులైనప్పుడు కార్యదర్శిగా నియమితులైనారు.

శ్రీ రామారావు అఖిలభారత రాజకీయ రంగానికి కొత్తవాడు. ఆయన రాజకీయ జీవితం ఇంతవరకు మైసూరు రాష్ట్రానికే పరిమితం. అయితే, ఆయన రాష్ట్రీయ పార్లమెంటులో మరి రాష్ట్రంగనిచిత్తులోను సభ్యత్వం వహించకపోలేదు.

శ్రీ రామారావు మైసూరు హోంమంత్రిగా సామర్థ్యాన్ని ప్రదర్శించారు. తన తత్కాలగొరవానికి భంగకరమని భావించి, ఆయన దేవితోను రాజీ పడడు. మైసూర్‌లోని మధుగిరిలో పోలీసులు అత్యాచారాలు జరిపారన్న ఆరోపణను పరిశీలించడానికి ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిర్ణయించగా, అది పోలీసు మంత్రిగా తనపట్ల అవిశ్వాస ప్రకటనగా పరిగణించి, శ్రీ రామారావు తన పదవికి రాజీనామా నివ్వడానికి సిద్ధపడ్డారు. సమర్థుడైన సహచరుని చేజారకుండా కొల్పోవడం ఇష్టం లేక శ్రీ నిజలింగప్ప ఆయన రాజీనామా ఆమోదించ లేదు.

శ్రీ రామారావు 1955-56లో మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి. 1956 నవంబర్ 1వ తేదీన విశాల మైసూర్ రాష్ట్రం అవతరించినప్పుడు నిజలింగప్ప మంత్రివర్గంలో ఆయన సభ్యుడు. అప్పటి నుంచి ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా శ్రీ నిజలింగప్పకు విశ్వాస పాత్రుడైన సహచరుడుగా వుంటూనాడు.

శ్రీ రామారావు మునిసిపల్ రాజకీయాల ద్వారా రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించారు. 1960 నుంచి కూడా ఆయన మైసూర్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సభ్యులు వరుసగా నియోజక వర్గం నుంచి వస్తున్నారు.

కొత్తగా అఖిల భారత రాజకీయ రంగంలో ప్రవేశించిన ఆయన ఏపాటిగా రాణించగలరో వేచిచూడాలి. — టి.

"విద్యార్థులు తక్షణమే సమ్మెను విరమించాలి"

విశాఖలో జరిగిన తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం విజ్ఞప్తి

ఆందోళనలవల్ల కాసులు జరగనందున పరీక్షల వాయిదాకు వైస్-ఛాన్సలర్‌కు అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" వార్త)

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 —

విద్యార్థులు చేటికి మాటికి ప్రదర్శనలు, సమ్మెలు చేయడం పట్ల ఇక్కడ తల్లి దండ్రుల, అధ్యాపకుల సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ సంఘం సమావేశమై భాషా సమస్య భాషా వివాదాన్ని విద్యాపరంగా అరికట్టి విద్యార్థులోకంలో ప్రబలిన అశాంతిని పరులకు ప్రభుత్వ నాయకులను పరిచయపెట్టి సమ్మెలు, తదితర ఆందోళనలను ఆపవలసిందిగా విద్యార్థులను సంఘం కోరింది.

ఈ సంఘం సమావేశమై భాషా సమస్యను విద్యార్థులోకంలో ప్రబలిన అశాంతిని గురించి తీవ్రంగా చర్చించింది.

విద్యార్థులు తమ భావాలను ప్రజాస్వామ్య, రాజ్యాంగ బద్ధమైన మార్గాల ద్వారా వ్యక్తం చేయడానికి బదులు, సంఘ విద్రోహశక్తుల ప్రభావానికి వశులై సమ్మెలు చేయడానికి సిద్ధం కావడం పట్ల తీవ్ర సంఘం అభిప్రాయపడింది. విద్యార్థులు తమ సమ్మెలద్వారా, ప్రజల శాంతియుత జీవనాన్ని కలుషితం చేస్తున్నట్టు సంఘం భావించింది.

సంఘ విద్రోహశక్తుల ప్రోత్సాహానికి లోను కారాదని విద్యార్థులకు ఈ సంఘం విజ్ఞప్తి చేసింది.

భాషా వివాదాన్ని విద్యాపరంగా అరికట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వ నాయకులను కోరింది.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ సలహా నిమిత్తం పరిచింది. శాంతి భద్రతలను కాపాడడానికి తగిన చర్యలను తీసికొనవలసిందిగా ప్రభుత్వాన్ని సంఘం అభ్యర్థించింది. సంఘ విద్రోహ శక్తులను తగు చర్యలతో అణచివేయాలని కూడా సంఘం కోరింది.

సమ్మెలవల్ల క్లాసులు జరగక, కోర్సులు పూర్తికాకుండా వున్నదృష్ట్యా మే టిమ్మి లేవన్‌తో పాటు యూనివర్సిటీ పరీక్షలను వాయిదా వేయాలని సంఘం సమావేశం కోరింది.

శ్రీ రంగనాథం అధ్యక్షులుగా, శ్రీ టి. పోతులింగం కార్యదర్శిగా అడ్‌హాక్ కమిటీ ఏర్పాటైంది

చిలకమర్తి వారి బహుముఖ ప్రజ్ఞ

హైదరాబాద్ సభలో పలువురు పత్రాల ప్రస్తుతి

హైదరాబాద్, ఫిబ్రవరి 6 — శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి బహుముఖ ప్రజ్ఞా విశేషాలను కొనియాడుతూ పంపిన సందేశాలలో ఆయన దూసిన వెలుగు బాటను ఎలుపుమని పండితులు మొన్న రాత్రి ఆంధ్ర భారత్వం పరిషత్తులో ప్రస్తుతించారు.

శ్రీ చిలకమర్తివారి శత జయంత్యుత్సవాలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు ఇక్కడ మొదలు జరిపారు.

శ్రీ అల్లావజ్ఝల శివశంకరస్వామి అధ్యక్షత వహిస్తూ, శ్రీ చిలకమర్తివారు యుగపురుషులని కొనియాడారు.

శ్రీ చిలకమర్తివారి జీవితాన్ని గురించి, వారి ఇతర వ్యాసంగాలు గురించి శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి మాట్లాడుతూ పంచ పంచకావ్యాలలో, సాహిత్య సేవలో ఆయన యావజ్జీవితాన్ని గడిపారన్నారు. హరిజనుల కోసం ఆంధ్ర దేశంలో ప్రారంభించిన మొట్టమొదటి పాఠశాల ఆయన స్థాపించినదే అని అన్నారు.

ఒక దంగా వీరేశలింగంగారికి వీరు శిష్యులయినా, అనేక విషయాలలో వీరు గురువును మించిన శిష్యులని ఆయన అన్నారు.

శ్రీ బండా కనకలింగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ చిలకమర్తి వారి నాటకాలు బహుళ జనరంజన పొందాయని అన్నారు.

ఆయనప్రాయిన గయోపాఖ్యానం ఒక్కటే లక్షి ప్రతులు దాకా అమ్ముడు పోయాయని చెప్పారు. అంతేకాకుండా శ్రీ కంగుమాయి ప్రకాశం పంతులుగారు చిలకమర్తివారి నాటకంలో ప్రవేశపెట్టిన పాత్రధారి పాత్రధారి అన్నారు.

రావూరు శ్రీ ముత్యంపాటి ముప్పుగు వక్తలుకూడా ప్రసంగించారు.

ఆరంభంలో అకాడెమీ కార్యదర్శి శ్రీ దివులపల్లి రామానుజరావు స్వాగతం చెప్పారు.

శ్రీ కె. రఘుమాయ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 — కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం, రసాయనాలశాఖ సహాయ మంత్రి శ్రీ కె. రఘుమయ్య ఫిబ్రవరి 8 వ తేదీన పిమ్మటంలో మద్రాసు వచ్చి, ఆయన మరునాడు మద్రాసు నుంచి విమానంలో బయలుదేరి తిరిగి న్యూఢిల్లీ వస్తారు.

వారుణ్ణి మరిలం ఫైనాన్సులను సమావేశం కోరింది.

దివి తాలూకాలో హిందీ వ్యతిరేక ఆందోళన

మచిలీపట్నం, ఫిబ్రవరి 6 — దివి తాలూకాలో విద్యార్థులు హిందీ వ్యతిరేక ఆందోళన కారణంగా నాగాయలంక, కోడూరుల మధ్య తిరిగే బస్సులన్నీ ఆగిపోయాయి.

తాలూకా కేంద్రమైన అవనిగడ్డలో విద్యార్థులు బస్సులపై రాళ్ళు విసిరారు.

నాగాయలంక, విజయవాడల మధ్య నడిచే బస్సులను అయ్యంకిలో విద్యార్థి ప్రదర్శనలు నిలిపివేస్తున్నారు.

మచిలీపట్నం, లూజు మార్గంలో కామేపాడు, కపులపాలెం గ్రామాలలో కూడా బస్సులను అడ్డుకున్నారు. విద్యార్థి ప్రదర్శనలు హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు.

పోలీసులలో ఉద్యమం తీవ్రరూపం దాల్చింది.

మచిలీపట్నంలో లేడియాంపీ హైస్కూల్, నేషనల్ హైస్కూల్ విద్యార్థులు సోమవారం నుంచి సమ్మె చేస్తున్నారు. విద్యార్థి ప్రదర్శనలు బస్సులను, కార్లను అపి హిందీ వ్యతిరేక నినాదాలను అంటిస్తున్నారు.

పెంజమూరులో

పెంజమూరు, ఫిబ్రవరి 6 — ఒకవైపు తేదీ పెంచి ఇక్కడి విద్యార్థులు పాఠశాలకు హాజరు కావడంలేదు. హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా వారు శాంతియుతంగా ఊరేగింపు జరిపారు. రెండవ అది సాయంత్రం అరు గంటలకు ప్రారంభించిన ఊరేగింపు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ బొమ్మలను పూరేగించి బస్సు స్టాండువద్ద ముగిసింది.

స్వామి రామానందతీర్థ పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 — దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఫిబ్రవరి 9 ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు స్వామి రామానంద తీర్థ ఈ కింది ప్రకటన చేశారు.

"ఇటీవల భాషాసమస్య పేరుతో దేశంలో చెలరేగిన హింసాత్మక సంఘటనలు. వాటి వలన ప్రజల ఆస్తులకు కలిగిన నష్టం పట్ల దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రరాష్ట్ర కార్యనిర్వాహక వర్గం ఇటీవల జరిగిన సమావేశంలో తన విచారం వ్యక్తం చేసినది.

"అర్ధ శతాబ్దికి పూర్వం మద్రాసులో దక్షిణ భారత హిందీ ప్రచార సభను మహాత్మాగాంధీ స్థాపించారు. దక్షిణ భారతంలోని నాలుగు భాషా ప్రాంతాలలో ఇరు ప్రజల సహకారంతో వేలాది హిందీ ప్రచారకులు సేవా పూర్వకమైన కృషి త్యాగబిరితో ఈ సభ అభివృద్ధి గాంచినది. అదే విధంగా గడచిన 33 సంవత్సరాలుగా ఆంధ్ర ప్రాంతీయులతో కూడి ప్రజా సహకారంతో హిందీ ప్రచారకుల నిరంతర కృషి వల్ల అభివృద్ధి చెందినది.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో ఆమోదిస్తున్నది. కాని ప్రజలపై హిందీకాని, ఇతర భాషలను కాని బలవంతంగా రుద్దడాన్ని గర్హిస్తున్నది. అనుసంధాన భాషగా హిందీ ప్రచారాన్ని సమర్థిస్తున్నప్పటికీ హిందీయేతర ప్రాంతాలపై బలవంతంగా హిందీని రుద్దరాదని, హిందీయేతర ప్రజలు స్వేచ్ఛగా అభిమానంతో, ప్రేమతో హిందీనేర్చుకోవే విధంగా క్రమక్రమంగా హిందీ భాషను బోధించడానేదే సభ లక్ష్యం ఇటీవల పార్లమెంటులో రూపొందించిన భాషాచట్టం. దానికి సంబంధించిన తీర్మానాలు హిందీ ప్రచారానికి అవాంతరాలుగా అయి పరిణమించడంలో వాటిని తగు విధంగా సమన్వయాత్మకంగా పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం అవసరమని ఆంధ్రశాఖ అభిప్రాయపడుతున్నది.

భాషా సమస్యను పురస్కరించుకొని ప్రజాక్షేమం అనుసరించి, వ్యక్తుల అస్తులను ధ్వంసం చేసే కార్యకలాపాలను జరపవలదని ప్రజలకు ముఖ్యంగా విద్యార్థి బృందానికి, దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర సమితియాగా విజ్ఞప్తి చేస్తున్నది".

మంత్రాలకమిటీ

నివేదిక సమర్పించే గడువు పొడిగింపు సంభవం

మద్రాసు, ఫిబ్రవరి 6 — తూము నీటిరణ శాసనాల పరిశీలన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. ముల్లా ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమ నివేదికను సమర్పించడానికి గల గడువును పొడిగించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరగలనని తెలియజేశారు.

ఇప్పటి గడువు

18 లక్షల టన్నుల ఎరువులు

సప్లయికి తూర్పు జర్మనీతో ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4— 18 లక్షల టన్నుల ఎరువుల సప్లయికి తూర్పు జర్మనీతో ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఒప్పందం చేసుకొన్నది.

1968-72 లోపుగా తూర్పు జర్మనీ పొటాష్ ఎరువును ఇండియాకు ఈ ఒప్పందం కింద సప్లయిచేస్తుంది.

వర్ధమాన దేశాలకు జపాన్ సహాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 — అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయంచేయడానికి టారిఫ్ పద్ధతులను తాత్కాలికంగా కలుగజేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా వుందని జపాన్ ప్రతినిధివర్గం నాయకుడు ఇట్సు సబురోసేనా నేడు వెల్లడించాడు.

అభివృద్ధిచెందుతున్న దేశాలకు జపాన్ ఆర్థిక సహాయం కొనసాగగలదని ఆయన అన్నారు.

ఆగ్నేయ ఆసియా అభివృద్ధికి మంత్రుల స్థాయి సమావేశం జరపడం గురించి జపాన్ ప్రతినిధివర్గ నాయకుడు ప్రస్తావించాడు. ప్రాంతీయ స్థాయిలో సహకారం సాధించడానికి ఇటువంటి సమావేశాలు కీలకప్రాత్రను నిర్వహించగలవని తమ ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు.

అభివృద్ధిచెందుతున్న దేశాలు వ్యవసాయ రంగంలో ప్రగతిని సాధించాలని వుండుండదన ఆయన అన్నారు

"బీహార్, రాజస్థాన్‌లలో ప్రస్తుత ప్రభుత్వాల పతనం తప్పదు"

ఇందిరాగాంధి మంత్రివర్గం కూడా కూలిపోగలదని

శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా జోస్యం

వివిధ ప్రతిపక్ష ప్రముఖులతో చర్చలు జరపడానికి సన్నాహాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 —

కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు ప్రభుత్వాలను కూలద్రోయడానికి భారతీయ క్రాంతిదళ్ త్వరలో కొందరు కాంగ్రెసేతర పార్టీల నాయకులతో సంప్రతింపులు జరుపుతుంది.

భారతీయ క్రాంతిదళ్ కార్యవర్గ "అత్యవసర" సమావేశం రెండు రోజులపాటు ఇక్కడ జరిగింది. వచ్చే సమావేశం రాష్ట్రాలలో 17 వ తేదీన జరుగుతుంది.

భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షులు శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా పత్రికల వారితో మాట్లాడుతూ కాంగ్రెసు నాయకులలో అంతఃకలహాలు తీవ్రరూపంలో వున్నాయని, "ఒకరి కుర్చీకను మరొకరు కత్తిరిందడానికి" వారు సన్నద్ధులవుతున్నారని కేంద్రంలో కూడా కాంగ్రెసు ప్రభుత్వాన్ని కూలద్రోయడం అసాధ్యమైనసమయంకాదని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ చెయిర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగేతో శ్రీ సిన్హా ఇప్పటికప్పుడే సంప్రతింపులు జరిపారు. వచ్చే కొద్ది రోజులలో ఇతర పార్టీల నాయకులతో శ్రీ సిన్హా సంప్రతింపులు జరుపుతారు.

తాను ఈ నెలలోనే మద్రాసు వెళ్ళి ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైను కలుసుకొనగలనని ఆయన తెలిపారు. భాషా సమస్యను కూడా అప్పుడు తాను శ్రీ అన్నాదురైతో సంప్రతింపగలనని ఆయన అన్నారు.

బీహార్‌లో మండల్ ప్రభుత్వాన్ని "అతి త్వరలో" కూలద్రోయగలమని, ఈ విషయంలో శ్రీ వినోదానంద ఝా ప్రకటన దృష్టిలో వుంచుకొనవచ్చునని కాంగ్రెసు పార్టీలోని "అనైక్యతను" ఆ ప్రకటన వ్యక్తపరుస్తున్నదని శ్రీ సిన్హా అన్నారు.

రాజస్థాన్ పరిస్థితి

రాజస్థాన్‌లో కూడా కాంగ్రెసుఅధికారాన్ని కోల్పోగలదని శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా అన్నారు.

సుఖాడియా మంత్రివర్గాన్ని కూలద్రోయ గల ప్రతిపాదనపై ప్రభుత్వం మధ్య అంగీకారం కుదిరిందని ఆయన అన్నారు.

"ప్రతి ఎమ్మెల్యే ముందు వున్న అసలు సమస్య ఎవరు ముఖ్యమంత్రిగా వుండాలనేది మాత్రమే. ఈ సమస్యను త్వరలో పరిష్కరించడం జరిగినదని" అని శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో వి భారతీయ క్రాంతిదళ్ కాంగ్రెసుతో ఎట్టి పొత్తు పెట్టుకొనబోదని, భారతీయ లోక్‌దళ్‌లో కూడా చేరబోదని ఆయన అన్నారు. శ్రీ చరణ్‌సింగ్ కూడా లోక్‌దళ్‌లో చేరబోరని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ కాంగ్రెసులో చేరగలరనే వార్త నిరాధారమని అన్నారు.

భారతీయ క్రాంతిదళ్ కార్యవర్గం రెండు రోజుల సమావేశంలోను మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, పశ్చిమ బెంగాల్, రాజకీయ పరిస్థితిని సమీక్షించింది. దేశంలో శాంతి భద్రతల పరిస్థితి గురించి కూడా చర్చించడం జరిగింది.

నిరశన దీక్షకు రిపబ్లికన్ పార్టీ యోచన

జమిస్తాన్‌పూర్‌లో ప్రభుత్వం బంజరు సక్రమంగా పంపిణీ జరగాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5— కొందరు "పంపు వ్యక్తిరేకులు" జమిస్తాన్‌పూర్‌లో 30 ఎకరాల ప్రభుత్వం బంజరు భూములను చట్టవిరుద్ధంగా వంతడాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిరోధించాలని ఎమిలో త్వరలో నిరశనదీక్ష ముందు నిరశన దీక్ష ప్రారంభించాలని రిపబ్లికన్ పార్టీ యోచిస్తున్నది.

రిపబ్లికన్ పార్టీ ఇటీవలే ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది.

కానసపట్యూనాడు. రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి ఈశ్వరీబాయి విన్న కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌ను కలుసుకొని ఈ విషయాన్ని ఆయన దృష్టికి కూడా కొనివెళ్ళారు.

పంపు వ్యతిరేకులు ఈ భూమిని ఆక్రమించుకొని, ఎవరో ఒక నవాబు ఈ భూమి యజమాని అని చెబుతూ ప్లాటులుగా విడగొట్టి అమ్మివేస్తున్నారని శ్రీమతి ఈశ్వరీబాయి విలేకరులతో చెప్పారు.

మీరట్ అల్లర్లు

కొన్ని రాజకీయ పక్షాలు ప్రోత్సహించినట్టు అతివాద కమ్యూనిస్టు ఎం. పి. ఆరోపణ

కలకత్తా, ఫిబ్రవరి 5— మీరట్‌లో ఇటీవల జరిగిన అల్లర్ల వెనుక కొన్ని రాజకీయ పక్షాలున్నట్టు అతివాద కమ్యూనిస్టు పార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి బసు నేడు ఆరోపించారు.

శ్రీమతి ఇందిరాగాంధి మీరట్‌కు ఇటీవల అఖిలపక్ష పార్లమెంటు సభ్యుల బృందం మీరట్‌ను సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించింది.

బొలుని మృతి

హైదరాబాద్‌లో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5— 15 సంవత్సరాల వయస్సుగల ఒక బాలుడు నేడు ఉదయం ఇక్కడి దాదర్‌ఘాట్ వంతెన వద్ద పడుగెడుతున్న లారీనుంచి క్రిందపడి అక్కడికక్కడే మరణించాడు.

ఈ బాలుడు పడుతున్న లారీని వెనుక వైపునుండి తాడు పట్టి పట్టుకొనబట్టు అనిస్టెట్ ట్రాఫిక్ పోలీసు కమిషనరు శ్రీ దొరై తెలియజేశారు.

మృతుని బల్లిపండ్రుడు తనవద్దకు వచ్చి, డ్రైవరు నెరుస్తుడు కానందున అతనిపై శేను పెటబడ్డని, తమ కొమరుడిదే తప్పు అని చెప్పినట్టు ఆయన తెలియజేశారు.

ఆంధ్రజ్యోతి ఫిబ్రవరి 6, మంగళవారం 3 వ పేజీ

కాంగ్రెసు పార్టీ నుంచి శ్రీ అశ్తోష్ సస్పెన్షన్

బి. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ సుందర్ చర్య

ప్రత్యర్థివర్గం నాయకుని ప్రకటనలు అప్రతిష్ఠాకరంగా వున్నట్టు వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 4 —

పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు ప్రత్యర్థివర్గం నాయకుడు శ్రీ అశ్తోష్ ఘోష్ (ఎం. ఎల్. సి.)ను కాంగ్రెసు నుంచి సస్పెండ్ చేయడం జరిగింది.

కాంగ్రెసు పార్టీ కార్యక్రమానికి, విధ్యేయాలకు విరుద్ధంగా బహిరంగంగా విషం చేస్తున్నట్టు అశ్తోష్ ఘోష్‌పై ఆరోపణ చేస్తూ పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎ. సుందర్ మందర్ ఆయనకు లేఖ వ్రాశారు.

ఆ లేఖ ప్రతిని నేటి సాయంత్రం పత్రికలవారికి పంపుదల చేశారు

కాంగ్రెసు నాయకుల పిర్యాదులను ఉల్లంఘిస్తూ, కాంగ్రెసు పార్టి ప్రతిష్ఠకు కించపరచేవిధంగా శ్రీ అశ్తోష్ ఘోష్ వ్యవహరిస్తున్నట్టు ఆరోపించబడింది.

సస్పెండ్ చేస్తూ గైకొన్న చర్య అవసరం క్రమశిక్షణ చర్యతీసుకోవడం జరుగగలదని శ్రీ మందర్ ఎ తక్కలవారికి వివరించారు. ఈ వివరాలను శ్రీ అశ్తోష్ ఘోష్‌కు వ్రాసిన లేఖలో కూడా పేర్కొన్నారు.

శ్రీ ఘోష్ గైకొన్న చర్య ప్రస్తుత పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీ సమావేశాన్ని, పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని వచ్చే పేజన తేదిన వేరువేరుగా ఏర్పాటు చేస్తారు. ఈ సమావేశాలలో శ్రీ ఘోష్‌పై క్రమశిక్షణ చర్య గైకొనడం గురించి చర్చిస్తారు.

పార్టీ బలపరిచడం, శ్రీ ఘోష్ చేస్తున్న ప్రకటనల దృష్ట్యా అయనపై చర్య గైకొనాలని కొందరు పి. సి. సి. లెజిస్లేచర్ పార్టీ సభ్యులు సూచించారని కూడా డాక్టర్ మందర్ తెలిపారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అగ్రనాయకులు నేడు ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్‌ను కలుసుకొని రాజకీయ పరిణామాలను గురించి చర్చించారు.

శ్రీ అతుల్య ఘోష్, డాక్టర్ పి.సి.సుందర్, శ్రీ సిద్ధార్థ శంకర్ రే నేడు ముఖ్యమంత్రిని కలుసుకున్న వారిలో వున్నారు.

పోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ మంత్రి ఎవరూ వైదొలగలేదని డాక్టర్ పి. సి. ఘోష్ పత్రికా విలేకరులకు డాక్టర్ మందర్ తెలిపారు.

శ్రీ అతుల్య ఘోష్ ఎత్తుగడ

పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ పి.సి.ఘోష్ నాయకత్వాన ఏర్పడిన మంత్రివర్గ మనుగడ ఎల్లప్పుడు తన కట్టి పండగలాంటిదని శ్రీ అతుల్య ఘోష్ అన్నారు.

శ్రీ అశ్తోష్‌ఘోష్‌తో పార్టీని విడిచివెళ్ళే ఎం. ఎల్. ఎ. లు ఎవరో తనకు తెలియదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి చేపట్టిన ఒక ప్రకటన చేస్తూ తనను మంత్రివర్గంలోకి తీసుకొనవలసిందని అశ్తోష్‌ఘోష్ రాయబారులను పంపారని అన్నారు.

అయితే అశ్తోష్ ఘోష్ పట్ల కేసు వున్నందున తమ ముఖ్యమంత్రి వర్గంలోకి తీసుకొనజాలనని తెలియజేశానని, కనీసం కేసును ఉపసంహరించవలసిందిని వారు కోరారని, అందుకు కూడా తాను సమ్మతించలేదని ముఖ్యమంత్రి అన్నారు.

సైగాన్‌లో తిరిగి కర్ఫ్యూ

గెరిల్లాల దాడి ప్రమాదం

సైగాన్, ఫిబ్రవరి 4— సైగాన్‌లో నేడు తిరిగి కర్ఫ్యూ విధించడం జరిగింది.

వియట్కాంగ్ గెరిల్లాలుతిరిగి సైగాన్‌పై మరొక దాడి జరపగలరనే పుకార్ల దృష్ట్యా కర్ఫ్యూ విధించారు.

విధులలో ఎవరూ వుండగూడదని భారతీయ కాలమానం ప్రకారం నేటిరాత్రి 4.30 గంటలకు ఉత్తర్వు జారీచేశారు. సైగాన్ నగరంలో అదనపు సైనిక దళాలు ప్రవేశించాయి.

విధులలో కనిపించినవారిని కాల్చివేయ వలసిందని పోలీసులకు ఉత్తర్వు జారీ చేశారు.

కర్ఫ్యూ విధించిన మరుక్షణంలో దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ భవనం సమీపంలో కాల్పులు జరిగినవి. భయభ్రాంతులైన గార్డు ఒకరిపై మరొకరు కాల్పులు జరుపుతున్నారు

చైనాలో మావో వ్యతిరేకులకు ఉరిశిక్షలు

మాస్కో రేడియో వెల్లడి

టోక్యో, ఫిబ్రవరి 4— మావోసేటుంగ్ వ్యక్తి పూజను విరోధించే చైనీయులకు పెద్దఎత్తున మరణ శిక్షలు విధిస్తున్నట్టు మాస్కో రేడియో వెలడించింది.

షాంఘైలో ముగ్గురికి మరణ శిక్షలు విధించారని, మరి పెక్కుమందికి జీవిత శిక్షలు విధించారని మాస్కో రేడియో తూర్పు ఐరోపా భాషా ప్రసారంలో పేర్కొన్నది.

ముఖ్యమంత్రి పదవికి శ్రీ చరణ్‌సింగ్ రాజీనామా

సమన్వయ సంఘం ఆమోదించక పోయినప్పటికీ సమర్పించగలరట

మీరట్, ఫిబ్రవరి 4 —

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికి తాను రాజీనామా చేయగలనని శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

సంయుక్త విధాయక్‌దళ్ సమన్వయ సంఘం తన రాజీనామాను తిరస్కరించినప్పటికీ ముఖ్యమంత్రి పదవి నుంచి తాను వైదొలగగలనని ఆయన అన్నారు.

కాంగ్రెసు తోడ్పాటుతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు తాను ఢిల్లీలో కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు జరిపగలనని వచ్చిన వార్తలను శ్రీ చరణ్‌సింగ్ ఖండించారు.

చరణ్‌సింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ తన రాజీనామా విషయంలో ఎట్టి సంకల్పం లేదని అన్నారు

ఇండియా ప్రగతి

పెక్కు దేశాల ప్రతినిధుల అభినందన

న్యూఢిల్లీ, జనవరి 5— ఇండియా ప్రగతిని పెక్కు దేశాల ప్రతినిధులు ప్రశంసించారు.

భారతీయ ప్రజల అశలు సఫలీకృతం కావాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.

ఇండియా ఆర్థిక ప్రగతిని ప్రోంది ప్రతినిధివర్గం నాయకులు మైకెల్ డి ఎంతో అభినందించారు. తమ భవిష్యత్తు కూడా కీర్తిమయమే భావంతో కృతజ్ఞతతో కృషి జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఇండియా సాధించిన ప్రగతి ఆసియాలో ఇతర దేశాలకు అద్భుతాయమైనదని జపాన్ ప్రతినిధివర్గం నాయకుడు షినా పేర్కొన్నాడు.

వ్యవసాయ రంగంలో మహత్తర విజయాలను ఇండియా సాధించినదని అమెరికా ప్రతినిధి అభివర్ణించాడు.

షేక్ అబ్దుల్లా సభలపై ఆంక్షలు

యు. పి. ప్రభుత్వం విధించే సూచన

మీరట్, ఫిబ్రవరి 4— అవసరమైతే షేక్ అబ్దుల్లా ప్రసంగించే సమావేశాలపై ఆంక్షలు విధించే అధికారాలను జిల్లా మేజిస్ట్రేటులకు యివ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు వెల్లడించారు.

మీరట్ అల్లర్లలో మరణించినవారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించగలదని కూడా ఆయన తెలిపారు.

భాషా సమస్యపై కేరళ వైఖరి

శ్రీ నిజలింగప్ప ప్రశంస

కొచ్చిన్, ఫిబ్రవరి 4— హిందీపై అసంధానకర చేయడంపట్ల కేరళ ప్రజలు ఎలాంటి ఆందోళన చేయకుండా జాతీయ దృక్పథం వహించడం ప్రశంసనీయమని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అన్నారు

కేరళ ప్రజలు హిందీని అభ్యుత్సాహంతో స్వీకరిస్తున్నారని, ఈ విధంగా దక్షిణాది రాష్ట్రాలు వాడు హిందీపట్ల అసక్తి చూపితే వచ్చే పది సంవత్సరాల ఈ విషయంలో అభివృద్ధి పరిశీలించితే దక్షిణాది వారికే మొదట పదవులు లభించగలవని ఆయన అన్నారు.

దక్షిణ భారత వాడి ప్రధానపని కేరళ రాష్ట్రం చేసిన సన్మానానికి ఆయన జవాబు చెబుతూ హిందీ భారతదేశానికి అనుసంధాన భాషగా వుండాలని, అయితే దక్షిణ భారతీయ ప్రజలపై దాన్ని నిర్బంధంగా విధించవలసి కాదు పరిడలలేదని అన్నారు. ఇతర మండలాల ఏ పదాలను కూడా స్వీకరించి హిందీ పరిపక్వం కావాలని, అప్పుడిది అందరికీ ఆమోదయోగ్యం కాగల అఖిల భారత భాషే కాగలదని ఆయన అన్నారు

మద్రాసు, ఫిబ్రవరి 4— కామన్వెల్త్ దేశాల సివిల్ సర్వీస్ ఉద్యోగులు ఇన్ను ఇక్కడి సమావేశాలు రేపు ఇక్కడి ప్రారంభం కానున్న కమ్యూనిస్టు దేశాల వాణిజ్య మంత్రుల సమావేశానికి అతిథులు రూపొందించారు.

జపాన్ వాణిజ్య ప్రతినిధులకు సన్మానం

గుంటూరులో ఇండియన్ టుబాకో అసోసియేషన్ చె

గుంటూరు, ఫిబ్రవరి 4— స్థానిక ఇండియన్ టుబాకో అసోసియేషన్‌వారు జపాన్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ డిపార్టుమెంట్ డైరెక్టర్ రియోనోపు కామురాబోను, మాన్యుఫాక్చరింగ్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ యామడాకు నేడు సాయంత్రం భాండారి అప్ కామర్స్‌లో సన్మానం చేశారు.

టుబాకో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎల్. వెంకటేశ్వరరావు అధ్యక్షతనజరిగిన సభలో అధ్యక్షతనహించారు. కార్యదర్శి శ్రీ సి.హెచ్. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు

ఈస్ట్ ఇండియా టుబాకో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. కె. ఎస్. ప్రకాశరావు అతిథులను పరిచయం చేశారు.

కానసనపట్యూడు, ముసనపల్లి కౌన్సిలర్ శ్రీ కె. చేబోలు హనుమన్న ప్రసంగిస్తూ, గత సంవత్సరం జపాన్ 25 వేల బేళ్ళ పొగాకు కొనుగోలు చేసిందని, ఈ సంవత్సరం దానికి రెట్టింపుకొనగలదని అభిప్రాయం వెలిబుచ్చారు.

పారిశ్రామిక రంగంలో జపాన్ సాధించిన ప్రగతిని ఆయన కొనియాడాడు.

యూరులు అర్. వి. ఎస్ రావు, మృత్యుంజయరావు అభ్యర్థులు కూడా ప్రసంగించారు.

సన్మానితులు సముచితరీతిని సమాధానం చెబుతూ జపాన్ మే నెలలో పిగ్ ఐరన్ ధర 20 శాతం ఎక్కువ చెయబడుతున్నట్టు ఎలాడించారు.

ఈ పరిస్థితులద్దృష్ట్యా పొగాకు తగిలిగి పుంజాకు పరిమాణం అధికంగా కొనుగోలుచేసేటకి లేకపోవచ్చునని, ప్రస్తుతం పెరిగిన పిమ్మట ఎక్కువ సరకును కొనుగోలు చేయడానికి ప్రయత్నించగలమని, తమ సంబంధిత సహకారం వుండుందని ఆయన చెప్పారు.

ప్రధాని ఇందిరాగాంధి పోర్టుబ్లెయిర్ ఆగమనం

పోర్టు బ్లెయిర్ ఫిబ్రవరి 5—

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం పోర్టు బ్లెయిర్ వచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అసంఖ్యాక ప్రజానీకం హర్షధ్వానాలతో స్వాగతం చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఐ. ఎన్. ఎస్. మైసూరు నౌకలో రెండు రోజులు ప్రయాణంచేసి నేడిక్కడకు వచ్చారు.

ఆమె పోర్టు బ్లెయిర్ చేరడానికి ముందు గానే నాలుగు భారతీయ నౌకలు ప్రధానికి ఎదురేగి స్వాగతం చెప్పినవి.

నౌకపై ప్రధాని ఇందిర పత్రికా గోష్ఠి

ఐ.ఎన్.ఎస్. మైసూర్ పై పోర్టు బ్లెయిర్‌కు వస్తూ ప్రధాని పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ అండమాన్‌ను తన నౌకా ప్రయాణం చాలా ఆసక్తిదాయకంగా వున్నదని అన్నారు.

ఆమె ఈ పత్రికలవారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వియత్నాం పరిస్థితి, భాషా వివాదాలను గురించి కూడా ప్రస్తావించారు.

వియత్నాం సమస్యకు సైనిక పరిష్కారం లేదని ఆమె అన్నారు. ఈ విషయంలో ఇండియా వైఖరిలో ఎట్టిమార్పు వుండబోదని ఆమె స్పష్టంచేశారు.

అక్కడి పరిస్థితిని మెరుగు పరచడానికి మరేదైనా కొత్త ప్రయత్నం చేస్తారా అని ప్రశ్నించగా అక్కడి మనము చేయగలిగినది ఏమీలేదని, ఆ సంక్షుణతో సంబంధం కలవారు మాత్రమే ఏ చర్యలనైనా గైకొనాలని ప్రధాని అన్నారు. పరిస్థితి అలాగే కొనసాగితే అది విస్తృతం కాక తప్పదని ప్రధాని స్పష్టంచేశారు.

సమితి వాణిజ్యం, అభివృద్ధి ద్వితీయ మహాసభలు

రాత్రిపూట కూడా సమావేశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5— సమితి వాణిజ్యం, అభివృద్ధి ద్వితీయ మహాసభ నేడు, రేపు రాత్రి కూడా సమావేశాలను జరుపుతుంది. వివిధ దేశాల ప్రతినిధి వర్గాలు ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై ప్రసంగాలు చేయడానికి ఉపయుక్తంగా ఈ విధంగా సాయం తీర్చుకుంటాయి.

పెక్కుదేశాల ప్రతినిధివర్గాల నాయకులు తమ తమ దేశాలకు త్వరలో తిరిగి వెళ్ళాలనే ఆసక్తితో వున్నారని. అందుచేత రాత్రిపూట కూడా సమావేశం కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందని సభాధ్యక్షులు శ్రీ దినేష్ సింగ్ పేర్కొన్నారు.

సింహళం స్వాతంత్ర్య వార్షికోత్సవాలు

కొలంబో ఫిబ్రవరి 4— సింహళం 20 వ స్వాతంత్ర్య వార్షికోత్సవాలను నేడిక్కడ నిరాడంబరంగా జరుపుకున్నారు.

కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు

—శ్రీ మసానీ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5—

ప్రస్తుత "అస్తవ్యస్త" రాజకీయ, ఆర్థిక పరిస్థితినుంచి దేశాన్ని కాపాడాలంటే కేంద్రంలో అన్ని ప్రజాస్వామిక పక్షాలతో కూడిన మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించడ మొక్కటే మార్గమని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్ మసానీ నేడిక్కడ చెప్పారు.

తరిన విధానం ఆశయాలకు విరుద్ధంగా ఇందిరా గాంధి ప్రభుత్వం గత కొద్ది మాసాలుగా తన విడికాంగ విధానం విషయంలో "భారీయేతర యూనియన్ పైవుకు మొగ్గుతున్నదని ఆయన ఆరోపించారు.

